వరంగల్ వాయిస్
www.warangalvoice.net
Evening Daily
వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 299 బుధవారం | 12 జూన్ 2024 | పేజీలు : 08 | వెల రూ. 5

## బాల కార్మికుల నిర్మూలనకు కమిటీ



8లో

22 మందితో టాస్క్ ఫోర్స్

జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

# ఆత్మీయత అదిరింది


**పార్లమెంట్ సభ్యురాలికి పార్టీ శ్రేణుల నీరాజనం**

**శ్రీ సత్య సాయి కన్వెన్షన్ హాల్‌లో డాక్టర్ కడియం కావ్యకు ఘన సన్మానం**

**తరలివచ్చిన ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు**



వివరాలు 2లో..



హోరాహోరీ జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో భారీ మెజార్టీని సొంతం చేసుకున్న డాక్టర్ కడియం కావ్యకు స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, స్థానికులు నీరాజనం పలికారు. ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా బుధవారం దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్ రెడ్డి, కెఆర్ నాగరాజులతో కలిసి నిర్వహించిన భారీ ర్యాలీలో కడియం కావ్యవ పాల్గొన్నారు. అఖండ విజయం అందించి అక్కున చేర్చుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలకు, కార్యకర్తలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. అభిమానులు గజమాలతో వారిని సత్కరించారు. వేలాదిమంది అభిమానులు వెంట రాగా మడికొండలోని శ్రీ సత్య సాయి కన్వెన్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఇప్పటి వరకు పార్టీ అభ్యర్థుల విజయానికి పాటుపడిన ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యకర్తలంతా ఇకనుంచి ప్రభుత్వం చేపట్టే ప్రతి పథకం అర్హులకు చేరేలా మొక్కవోని దీక్షతో కృషి చేయాలని పిలుపునిచ్చారు.

- వరంగల్ వాయిస్, మడికొండ



8లో

## విద్యారంగానికి పెద్దపీట

రాష్ట్ర పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించండి

**మంత్రికి జర్నలిస్టుల వినతి**

దేశాయిపేట శివారులో వరంగల్ తూర్పు నియోజకవర్గం పరిధిలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకోసం నిర్మించిన 200 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే కేటాయించాలని కోరుతూ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు వినతిపత్రం అందజేశారు. బుధవారం బడిబాట కార్యక్రమంలో పాల్గొనేందుకు ఖిలావరంగల్ వచ్చిన మంత్రిని కలిసి జర్నలిస్టులకోసం నిర్మించిన డబుల్ బెడ్ రూంలు అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారాయని, తలుపులు, కిటికీలు, పైపులు ధ్వంసం చేశారని పేర్కొన్నారు. దీనిపై స్పందించిన మంత్రి విషయం సీఎం దృష్టికి తీసుకెళ్లి తగిన నిర్ణయం తీసుకుంటామన్నారు.

-వరంగల్ వాయిస్, కాశిబుగ్గ




8లో..

## గన్నారంలో.. అక్రమ మైనింగ్

- లారీలతో మట్టి తరలింపు
- నిద్రావస్థలో సంబంధిత అధికారులు
- భారీ వాహనాలతో ఇబ్బందులు పడుతున్న స్థానికులు

# ఆత్మీయత అదిరింది



**పార్లమెంట్ సభ్యురాలికి పార్టీ శ్రేణుల నీరాజనం**

**శ్రీ సత్య సాయి కన్వెన్షన్ హాల్ లో డాక్టర్ కడియం కావ్యకు ఘన సన్మానం**

**తరలివచ్చిన ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు**

**వరంగల్ వాయిస్, మడికొండ :** వరంగల్ ఎంపీగా విజయం సాధించిన డాక్టర్ కడియం కావ్య పరిచయ, ఆత్మీయ సమ్మేళనానికి ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, స్థానికులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన భారీ ర్యాలీలో ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి పాల్గొన్నారు. అనంతరం మడికొండలోని సత్య సాయి కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్ రెడ్డి, కెఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర, కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఆపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నెని రవీందర్ రావు, గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి, డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, ఐత ప్రకాష్ రెడ్డి, కార్ప ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి, ఇతర కార్పొరేషన్ చైర్మన్లు, ఏఐసీసీ నాయకులు, జిల్లా నాయకులు, స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### తండ్రికి తగ్గ తనయ : మంత్రి సురేఖ

ప్రజల ఆదరాభిమానాలతో గెలిచి పార్లమెంట్ కు వెలుతున్న డాక్టర్ కడియం కావ్య తండ్రికి తగ్గ తనయగా పేరు తెచ్చుకోవాలని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. కావ్య గెలుపునకు కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. కడియం శ్రీహరి వ్యక్తిత్వం గొప్పదని, ఎంతో పరిపాలన అనుభవం ఉన్నదని, అవినీతి రహితమైన పాలన అందించే వ్యక్తి అని కొనియాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ఇదే క్రమశిక్షణతో పని చేసి పార్టీ అభ్యర్థుల విజయానికి బాటలు వేయాలన్నారు. కార్యకర్తలు ఓపికగా ఉండాలని, పార్టీలో ప్రతీ ఒక్కరికీ సముచిత స్థానం దక్కుతుందన్నారు. అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాల్సిన బాధ్యత కార్యకర్తలదే అన్నారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి అభివృద్ధికి పాటుపడాలన్నారు.

### పేరుపేరున కృతజ్ఞతలు.. ఎంపీ కడియం కావ్య

లోక్ సభ ఎన్నికల్లో భారీ మెజారిటీతో విజయాన్ని అందించిన కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరికీ డాక్టర్ కడియం కావ్య పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఎవరికీ వారే అభ్యర్థిగా భావించి నా కోసం కష్ట పడ్డారన్నారు. ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉంటకూ వారి కష్టసుఖాల్లో పాలు పంచుకుంటానన్నారు. మీ అందరి ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలని కోరారు. ఎంపీ ఎన్నికలతో అయిపోలేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ జెండా ఎగురావేయాలని పిలుపునిచ్చారు. నా తండ్రి కడియం శ్రీహరిని నిలబెట్టే విధంగా పని చేస్తానన్నారు.


### నా బాధ్యత పెరిగింది.. ఎమ్మెల్యే కడియం

ఎంపిగా కడియం కావ్య గెలుపుతో ఇప్పుడు నా బాధ్యత పెరిగిందని స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతానన్నారు. నియోజకవర్గంలో గ్రూపులు లేవన్నారు. ఎవరైనా గ్రూపులు అని తిరిగితే తోకలు కత్తిరించడం ఖాయమని హెచ్చరించారు. పనిలో పోటీ పాడుదాం... కూర్చునే సీటులో కాదంటూ హితవు పలికారు. దేవాదుల ప్రాజెక్టుతో నియోజకవర్గంలోని ప్రతీ గ్రామానికి సాగు నీరు అందించే బాధ్యత నాది అన్నారు. నియోజకవర్గంలో పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత ఉందన్నారు. నా ఎజెండా అభివృద్ధి, విద్యా, వైద్యం, ప్రతీ ఎకరాకు సాగు నీరు అందించడమే అన్నారు. నియోజకవర్గ ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు.









### అభినందన సభలో కుడా చైర్మన్

మడికొండలోని సత్యసాయి కన్వెన్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన అభినందన సభలో పరకాల నియోజకవర్గ ఇంచార్జి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కష్టపడిన నాయకులు, కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. రానున్న రోజుల్లో మరింత కష్టపడి గ్రామ పంచాయతీల్లో కాంగ్రెస్ సత్తా చాటాలన్నారు.



### కావ్యకు అభినందనలు తెలిపిన జంగా..

వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆహ్వానం మేరకు తెలంగాణ స్టేట్ ఆయిల్ సీడ్స్ ఫెడరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారీ మెజార్టీతో గెలిచిన కావ్యకు శాలువ కప్పి హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు.



### వెంకన్నను దర్శించుకున్న కావ్య

జనగామ జిల్లా చిల్పూర్ మండల కేంద్రంలో కొలువై ఉన్న శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామిని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, స్టేషన్ ఘన్ పూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి దర్శించుకున్నారు. ఆలయ ఈవో, ఆలయధర్మ కర్త, అర్చకులు వారికి పూర్ణ కుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదమంత్రోచరణలతో ఆశీర్వచనం చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందచేశారు. అంతకుముందు వీరికి బోనాలు, కోలాటాలు, డప్పు చప్పుళ్లతో ఘన స్వాగతం పలికారు.



### ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య..

స్టేషన్ ఘన్ పూర్ మండలం చాగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన బడి బాట స్వాగత దినోత్సవం కార్యక్రమంలో మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, జనగామ జిల్లా అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్స్ అందజేశారు. విద్యార్థులచే ప్రమాణం చేయించారు. ఎన్ సీసీ విద్యార్థుల గౌరవ వందనం స్వీకరించారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరగాలి

### పరకాల శాసనసభ్యుడు రేవూరి



**వరంగల్ వాయిస్, పరకాల :** జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం పాఠశాలల ప్రారంభమవుతున్న సందర్భంగా ఆయన జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల పరకాలలో ప్రధానోపాధ్యాయుడు సీహెచ్ మధు అధ్యక్షతన దుస్తులు, పాఠ్య పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్కులు ఉచితంగా అందజేస్తుందన్నారు. అలాగే, హై క్వాలిఫైడ్ ఉపాధ్యాయులు ఉంటారని అలాగే, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా అన్ని మౌలిక సదుపాయాల కల్పించడం జరిగిందని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు ఈ వివరాలను తల్లి తండ్రులకు అవగాహన కల్పించి ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య పెంచాలని కోరారు. ఈ సందర్భంగా మరోక అతిథిగా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాలలు, మన ఊరు మన బడి కార్యక్రమంలో మంజూరు చేయబడిన పనులను త్వరితగతిన పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయులు శ్రద్ధ తీసుకుని విద్యార్థుల సంఖ్య పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ, ఎంపీపీ తక్కళ్లపల్లి స్వర్ణలత, మాజీ శాసన సభ్యుడు మొలుగూరి బిక్షపతి, ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు తహసీల్దారు ఏవీ భాస్కర్, మున్సిపల్ కమిషనర్ కె.నరసింహ మండల విద్యాశాఖ అధికారి రమాదేవి, స్థానిక కార్పొరేటర్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాల కార్మికుల చట్టాలపై అవగాహన




**వరంగల్ వాయిస్, తొర్రూరు :** పట్టణ కేంద్రంలోని స్థానిక లయన్స్ క్లబ్ లో బుధవారం ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినం సందర్భంగా తాలూకా న్యాయా సేవాధికార సంస్థ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సుకు స్థానిక జూనియర్ సివిల్ జడ్జి/చైర్మన్ ఎంఎల్ ఎస్ఏ మట్ట సరిత హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలందరూ బాల కార్మిక చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. తల్లిదండ్రులు 14 ఏళ్లలోపు పిల్లలను పనికి పంపరాదనీ షాపు యజమానులు కూడా వారిని పనిలో చేర్చుకోవద్దని, అలా జరిగితే చట్టపరమైన చర్యలు ఉంటాయని సూచించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కలువకొలను ప్రవీణ్ రాజు, జనరల్ సెక్రటరీ ఘనపురం రామకృష్ణ, సీడబ్ల్యూసీ చైర్ పర్సన్ నాగమణి, లేబర్ ఆఫీసర్ వినోద్ కుమార్, ఎస్ఐ జగదీష్, సీడీపీఓ న్యాయవాదులు, పోలీసు సిబ్బంది, కోర్టు సిబ్బంది పట్టణంలోని వ్యాపారస్తులు, చైల్డ్ వెల్ఫేర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలి



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** పట్టణ కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం పాఠశాల విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్స్ ను ఎమ్మెల్సీ నర్సిరెడ్డి చేతుల మీదుగా విద్యార్థిని, విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం పాఠశాల హెచ్ఎం లక్ష్మీనారాయణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్సీ నర్సిరెడ్డి సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలలో ఉన్న సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మంగళపెల్లి శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాధక్క ఆశయాలను కొనసాగిద్దాం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** సీపీఐ ఎంఎల్ పార్టీ కేంద్ర నాయకురాలు గోదావరి లోయ ప్రతిఘటన పోరాట నిర్మాత కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి సహచరి కామ్రేడ్ రాధక్క నిన్న హైదరాబాదులో క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ మృతి చెందారు. కామ్రేడ్ రాధక్కను స్మరించుకుంటూ బుధవారం వరంగల్ నగరంలోని ఖిలా వరంగల్ పడమరకోట తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమానికి న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు రాచర్ల బాలరాజు అధ్యక్షత వహించగా న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు గంగుల దయాకర్, వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తీగల జీవన్, మానవ హక్కుల వేదిక జిల్లా నాయకులు బండి కోటేశ్వరరావులు మాట్లాడారు. కామ్రేడ్ రాధక్క తను పాలిటెక్నిక్ విద్య అభ్యసించే క్రమంలోనే విప్లవ భావాలవైపు ఆకర్షితులయ్యారని, స్టూడెంట్ ఫెడరేషన్ విద్యార్థి సంఘంలో పనిచేశారని వారు తెలిపారు. సీపీఎం పార్లమెంటరీ రాజకీయాలను వ్యతిరేకించి విప్లవకారులు బయటికి వచ్చి కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి నాయకత్వంలో గోదావరి లోయ పరివాహక ప్రాంతంలో రహస్య విప్లవ దళాల నిర్మాణానికి నిర్మాణం చేస్తున్న క్రమంలో, తను కూడా కొంతమంది మహిళలతో దళ నిర్మాణం చేసి కమాండర్ గా పని చేశారు. తన దళంపై పోలీసుల దాడి జరిగిన సందర్భాలలో తోటి కామ్రేడ్లు చనిపోయిన ఆత్మవిశ్వాసంతో ముందుండి నాయకత్వం వహించారు. కామ్రేడ్ రాధక్క ఆయుధాలతో పట్టుబడిన తర్వాత జైలు జీవితాన్ని గడిపారు. అరెస్ట్ అయిన పలు సందర్భాలలో ప్రభుత్వ నిర్బంధానికి గురయ్యారు. ఈ దోపిడీ పాలకవర్గాల విధానాలకు ప్రత్యామ్నాయం పీడిత ప్రజల విముక్తికి నూతన ప్రజా స్వామిక విప్లవమే ఏకైక మార్గమని విశ్వసించారు. కామ్రేడ్ రాధిక మరణం విప్లవోద్యమానికి తీరని లోటు అని ఆమె ఆశయాలను కొనసాగిస్తామని వారన్నారు. ఈ సంతాప కార్యక్రమంలో బెల్లంకొండ రమేష్, వేణుగోపాల్, ఆకుల కుమారస్వామి, బైరబోయిన ఐలయ్య, గంధ్రతి హరిబాబు, ఇనుముల కృష్ణ, ఎండీ అక్బర్, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ శ్రేణుల సంబురాలు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** తూర్పు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి చిలువేరు రవీందర్ ఆధ్వర్యంలో వరంగల్ తూర్పు నియోజకవర్గంలో బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. బుధవారం ఆంధ్రప్రదేశ్ లో రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడికి ప్రమాణ స్వీకార మహోత్సవ సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ తరపున శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో కూడా తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవానికి వస్తుందని ఈ సందర్భంగా ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. తెలంగాణలో వచ్చే ఆదాయంలో 60 శాతం ఆదాయం తెలుగుదేశం పార్టీ చంద్రబాబు నాయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలోసృష్టించిన సంపదేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి చిలువేరు రవీందర్, ఠాకూర్ గణేష్ సింగ్, బరిగల సుధాకర్, బజ్జూరి వీరేశం, తవుటం సంపత్ కుమార్, కాంద్రాతి రాజు, పోలేపాక సాయి కుమార్, కానరాతి చిన్న రవి, సింగారపు మురళి, కొండపర్తి సాంబయ్య చారి, ఉడుత రాజు, సింగారపు దేవేందర్, రాజు పాల్గొన్నారు

## విద్యార్థులకు సివిల్ డ్రెస్‌ల పంపిణీ



**వరంగల్ వాయిస్, వరంగల్ :** రామన్నపేటలోని డాక్టర్ ఏ.రాజేంద్రప్రసాద్ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం వివిధ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 25 మంది విద్యార్థినులకు సివిల్ డ్రెస్సులు ట్రస్ట్ కార్యాలయంలో అందించారు. ప్రభుత్వం వారు ఏకరూప దుస్తులు ఇస్తున్న సందర్భంగా వారంలో ఒక రోజైనా సివిల్ డ్రెస్ వేసుకోవాలని సదుద్దేశంతో విద్యార్థులకు పంపిణీ చేశారు. ముఖ్యంగా విద్యార్థినులను తీసుకోవడంలో ప్రత్యేకతగా ఆడపిల్లలు ఓపిక, ఏకాగ్రత చదవడం వల్ల వారి ఇంట్లో ఉన్న మిగతా పిల్లలు చదవడానికి అవకాశం ఉంటుందని ఉద్దేశంతో ఇవ్వడం జరిగింది. ముఖ్యంగా ఆడపిల్ల చదువుతే తమ పిల్లలకు కూడా విద్యాబోధన చేయడానికి అవకాశం ఉంటుంది. అలాగే ఈరోజు బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం కూడా పురస్కరించుకొని ఎంతోమంది అభాగ్యులు చదవడానికి అవకాశం లేక వారి తల్లిదండ్రులు పిల్లలను వివిధ రకాల పనులలో పెడుతున్నారు. పని వద్దు బడిబాట కావాలనే నినాదంతో ప్రభుత్వం స్పందిస్తూ గతంలో బాల కార్మిక పాఠశాలలను నడిపించినట్టుగా తిరిగి వాటిని తిరిగి పునరుద్ధంచవలసినదిగా ప్రభుత్వానికి కోరారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ ట్రస్ట్ డాక్టర్ ఏ.రాజేంద్రప్రసాద్ తో పాటు ఆర్గనైజర్ శ్రవణ్ కోఆర్డినేటర్ మోహన్, వారణాసి ప్రకాష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సహకరించిన కరీంనగర్ వాస్తవ్యులైన ఎల్లంకి వెంకటేశంకు కృతజ్ఞతలు తెలిపారు.

# హిందూ భక్తుల బస్సుపై దాడి చేసిన ఉగ్రవాదులను మట్టు పెట్టాలి

**వరంగల్ వాయిస్, వరంగల్ :** జమ్మూ కాశ్మీర్‌లోని వైష్ణో దేవి కత్రా నుంచి శివ్‌ఖోడికి వెళ్తున్న హిందూ భక్తుల బస్సుపై ఉగ్రవాదులు బాంబులతో పాశవికంగా దాడి చేసి అమాయక భక్తులను చంపడాన్ని విశ్వహిందూ పరిషత్ తీవ్రంగా ఖండిస్తుందని భజరంగ్ దళ్ సంయోజక్ పల్లె ప్రదీప్ గౌడ్ తెలిపారు. విశ్వహిందూ పరిషత్ అఖిలభారత శాఖ పిలుపుమేరకు వరంగల్ పోచమ్మ మైదాన్ సెంటర్ లో ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి విశ్వహిందూ పరిషత్ వరంగల్ మహానగర కార్యదర్శి ఉదయ్ కుమార్ మాట్లాడుతూ హిందువుల దేవాలయాలను ఎంచుకొని ఉగ్రవాదులు బాంబు దాడులలో అమాయకమైన హిందువులు చనిపోవడంతో దేశవ్యాప్తంగా ఉగ్రవాదుల దిష్టిబొమ్మలను దహనం చేయడం జరిగింది. పాకిస్తాన్ పెంచి పోషించిన ఇస్లామిక్ జిహాదీ ఉగ్రవాదులు చేసిన పిరికి దాడిలో 10 మంది అమాయక హిందూ యాత్రికులు మరణించారు. ఈ క్రూరమైన నేరానికి యావత్ దేశం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిన ఘటన ఇదన్నారు. జమ్మూ కాశ్మీర్ చాలా కాలం పెంచి పోషించిన ఉగ్రవాదాన్ని పాకిస్థాన్ ఎదుర్కొంటోంది. ఆర్టికల్ 370ని తొలగించిన తర్వాత, ఒక ఆశ వెలుగు వచ్చింది. కానీ, ఉగ్రవాదుల మనోబలం ఇంకా తగ్గలేదని, హిందువులను లక్ష్యంగా చేసుకుని చంపే సంఘటనలు పెరిగాయని, ఇది స్పష్టంగా ఉంది. వీటన్నింటికీ కారణం పాకిస్థాన్ హస్తం ఉంది. భజరంగ్ దళ్ సురక్ష ప్రముఖ్ కొల్లూరి ఆదిత్య సాయి మాట్లాడుతూ దేశంలో కొత్త ప్రభుత్వం



ప్రమాణస్వీకారం చేసే సమయంలో ఇలాంటి సాహసోపేతమైన చర్యకు పాల్పడడం ద్వారా ఇస్లామిక్ ఉగ్రవాదులు దేశ సార్వభౌమాధికారానికి సవాలు లాంటిదని భజరంగ్ దళ్ హెచ్చరించింది. ఉగ్రవాదులను ఎరివేయడానికి కఠినమైన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని రాష్ట్రపతికి వినతి పత్రం పంపారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు పెండ్లి సునంద్, తాళ్లపల్లి రమేష్ గౌడ్, రామానుజం సంగినేని రాజేష్, భజరంగ్ దళ్ సంయోజక్ పల్లె ప్రదీప్ గౌడ్, ఎల్గం భరత్, చాతరాజు శ్రీకర్ యాదవ్, తవుటం గోపి, కన్నూరి నాగరాజు రామకృష్ణ, రామగిరి మోహన్ బాబు, దుర్గా వాహిని విభాగ్ సంయోజిక సంతోషం నాగమణి, చిగుమల్ల మౌనిక తదితర విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్, దుర్గా వాహిని కార్యకర్తలు పాల్గొన్నారు.

# నీట్ పరీక్ష పేపర్ లీకేజీపై విచారణ జరపాలి

## ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** దేశవ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో చదవడానికి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన నీట్ పరీక్ష ఫలితాలపై అనేక అనుమానాలు వెలువడుతున్న తరుణంలో పరీక్ష నిర్వహించిన తీరుపై కేంద్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని, మే 5న పరీక్షను నిర్వహించడం జరిగింది. దాదాపు దేశవ్యాప్తంగా 24 లక్షల మంది విద్యార్థులు పరీక్షను రాశారు. ప్రకటించిన ఫలితాల్లో అనేక అవకతవకలు జరిగాయని విద్యార్థులు, విద్యార్థి తల్లిదండ్రులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. వారి అనుమానాలకు సజీవ సాక్ష్యం ఆరుగురు విద్యార్థులకు 720 మార్కులకు 720 మార్కులు రావడం మరల వారి పరీక్ష కేంద్రం ఒకటే కావడం వలన వారి అనుమానాలకు బలాన్నిస్తుంది. కాబట్టి, తక్షణమే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై కేంద్ర ప్రభుత్వం స్పందించి పరీక్ష రాసిన మెడికల్ విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే నీట్ పరీక్షను రద్దు చేయాలని, దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు కేంద్ర ప్రభుత్వానికి చెప్పిన కూడా వారి మాటని పెడచెవిన పెట్టి, నిర్లక్ష్యం చేయడం ద్వారా వేలాది మంది ప్రతిభ గల విద్యార్థులు మెడికల్ విద్యకు దూరమవుతున్నారు. ప్రస్తుత విద్యాసంవత్సరం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై, పేపర్ లీకేజీలపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించాలని, అదే విధంగా, జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ అనుమతి లేని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలను సీజ్ చేయాలని, ఫీజుల నియంత్రణ చట్టాన్ని ప్రభుత్వం పటిష్టంగా అమలు చేయాలన్నారు. పాఠశాలలో షూ, టై, బెల్ట్, పాఠ్యపుస్తకాల, దందా, బంద్ చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న టీచర్, ఎంఈఓ, డీఈఓ, పోస్టులను వెంటనే భర్తీ చేసి ప్రభుత్వ విద్యారంగాన్ని పటిష్టం చేయాలని, పెండింగ్ లో ఉన్న రీయింబర్స్ మెంట్, స్కాలర్ షిప్స్ వెంటనే విడుదల చేయాలని జిల్లా కార్యదర్శి బాషబోయిన సంతోష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు వేల్పుల చరణ్, జిల్లా సమితి సభ్యులు కుంటి పవన్, శ్రీపతి వినయ్, దేవరాజుల శివ, రిషిత, రేష్మ, దీప్తి, వైష్ణవి, ప్రియాంక, అనూష, ఐశ్వర్య, రాము, రాజులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన సామాజిక బాధ్యత




**వరంగల్ వాయిస్, వరంగల్ :** బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడం మన సామాజిక బాధ్యత అని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కూనూరు సురేష్ కుమార్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జడ్పీఎస్ఎస్ స్కూల్ లో బుధవారం జరిగిన అంతర్జాతీయ బాల కార్మిక నివారణ దినోత్సవం సందర్భంగా భూపాలపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కూనూరు సురేష్ కుమార్ మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేంత వరకు భావి తరాలకు భవిష్యత్తు ఉండదన్నారు. అది మన సామాజిక బాధ్యతగా తీసుకొని ఎక్కడ బాల కార్మికులు కనిపించిన 1098కు ఫోన్ చేసి తగిన చర్యలకు ఉపక్రమించాలని తెలిపారు. అలాగే, ప్రతి ఒక్కరూ వారి వారి ఇండ్లలో బాలలను పనిలో ఎట్టి పరిస్థితిలో అనుమతించకూడదని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో చైల్డ్ లైన్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మొదలగు సంస్థలు బాల కార్మికుల నివారణ కోసం తగిన చర్యలు తీసుకోవడానికి ఉంటారని, ఏదైనా బాల కార్మికుల సమస్య మన దృష్టికి వచ్చినచో పై అధికారులకు తెలియచేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి జయరాంరెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కూనూరు సురేష్ కుమార్, కార్యదర్శి బల్ల మహేందర్, న్యాయవాదులు వేషాల అనిల్, నీలం ప్రశాంత్, రత్నం కిరణ్, అక్షయ, ప్రియాంక, రావుల రమేష్, లీగల్ ఎయిడ్ చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ మెంబర్ మెరుగు రవీందర్, న్యాయవాదులు, పాఠశాల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## రేపు మెగా కార్డియాక్ వైద్య శిబిరం

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** బాలసముద్రంలోని సాయి బాబా మందిరంలో రేపు ఉదయం ఏడు గంటల నుంచి 12 గంటల వరకు అనిల్ హార్ట్ కేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో కార్డియో ఇంటర్నేషనల్ కార్డియాక్ డాక్టర్ బన్న అనిల్ కుమార్ ఎండీడీఎం ఆధ్వర్యంలో ఉచిత మెగా కార్డియాక్ వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ మతుకుమల్లి హరగోపాల్ తెలిపారు. గుండె దడ, ఛాతినొప్పి, ఉపిరి ఆడక పోవడం, తల తిరుగుడు, అధికంగా చెమట పెట్టడం, మధుమేహం, రక్తపోటు, అధిక కొలెస్ట్రాల్ కలిగి ఉండటం వంటి సమస్యలతో బాధ పడే వారు ఈ వైద్య శిబిరంలో పాల్గొని గుండె సంబంధిత వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఆలయ చైర్మన్ మతుకుమల్లి హరగోపాల్ తెలిపారు.

## గ్యాస్, విద్యుత్ దరఖాస్తులను సరిచేసుకోండి

**వరంగల్ వాయిస్, తొర్రూరు :** మండల గ్రామ ప్రజల్లో ప్రజా పాలన పెట్టుకున్న దరఖాస్తులలో గ్యాస్, విద్యుత్ సరి చేసుకొనుటకు మండల ప్రజా పరిషత్ తొర్రూరు(ఎంపీడీఓ) కార్యాలయంలో బుధవారం కౌంటర్ ను ప్రారంభించారు. గ్యాస్ బుక్, కరెంటు బిల్లులు తీసుకొని రావాలని ప్రజలందరికి సూచించారు. ప్రతిరోజు ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5గంటల వరకు నమోదు చేసుకోనబడునని తెలిపారు. కాబట్టి, మండలం ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఎంపీడీఓ కోరారు.

## గిరిజన సంక్షేమ హాస్టళ్లలో సమస్యలు పరిష్కరించాలి



**వరంగల్ వాయిస్, జనగాం :** జిల్లాలోని గిరిజన సంక్షేమ హాస్టల్స్ సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ కలెక్టరేట్ ఏఓ రవీందర్ కు తెలంగాణ గిరిజన సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ గిరిజన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు భూక్యా చందు నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి అజ్మీర సురేష్ నాయక్ లు మాట్లాడుతూ జిల్లాలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గిరిజన బాలుర హాస్టల్స్, బాలుర బాలికల ఆశ్రమ పాఠశాలలో అదేవిధంగా బాలుర బాలికల కళాశాల సంక్షేమ హాస్టల్స్ సుమారు 12 వరకు ఉన్నాయని, వీటిలో స్థానికంగా నెలకొన్న మౌలిక సమస్యలన్నీ పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, వీటితో పాటుగా కాస్మోటిక్స్ అన్నిటినీ త్వరగా అందించాలన్నారు. ముఖ్యంగా సంక్షేమ హాస్టల్స్ ను ఆశ్రమ పాఠశాలలుగా కన్వర్ట్ చేయాలని, వీటిలో తరిగొప్పుల, చెన్నూర్, స్టేషన్ ఘనపూర్ గిరిజన బాలుర స్వగృహాలను గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలుగా కన్వర్ట్ చేస్తూ ఇంగ్లీష్ మీడియంలోనికి మార్చి 2024-2025 విద్యా సంవత్సరంలో ప్రారంభించాలని కోరారు. అదే విధంగా గతంలో మంజూరైన కొడకండ్ల మండల కేంద్రంలో ఉన్న గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలను ఇంగ్లీష్ మీడియంలోకి మార్చి ఈ విద్యా సంవత్సరం ప్రారంభం చేయాలని, జనగామ మండలం పసరమడ్ల గ్రామ పరిధిలోని గిరిజన బాలురు ఆశ్రమ పాఠశాలకు సొంత భవన నిర్మాణం కోసం ఐదు ఎకరాల స్థలం కేటాయించి, నిర్మాణం చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

## కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



**వరంగల్ వాయిస్, ఆత్మకూర్ :** మండల కేంద్రంలోని రైతు వేదికలో ఆత్మకూరు మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 46 మంది అర్హులైన లబ్ధిదారులకు రూ. 46 లక్షల 5 వేల 336 కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను బుధవారం పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు కళ్యాణ లక్ష్మి పథకం ఎంతో అండగా నిలుస్తుందని తెలిపారు. ఈ పథకం తెలంగాణ ప్రభుత్వం ద్వారా నేరుగా లబ్ధిదారులకు అందుతుందన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకంతో రాష్ట్రంలోని ఎంతో మంది పేద కుటుంబాలకు ఆడపిల్లల పెండ్లి భారం తగ్గిందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలు పేద విద్యార్థులకు వరం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు బీద విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ఒక వరం లాంటిదని, ఆ అవకాశాన్ని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రారంభోత్సవం సందర్భంగా 12న కరీమాబాదులోని పటేల్ విగ్రహం వద్ద గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల కాశిబుగ్గ ప్రధానోపాధ్యాయుడు బండారి భాస్కర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి కార్పొరేటర్ మరుపల్ల రవి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు అందజేశారు. ప్రాథమిక దశలోనే విద్యార్థులు చదువు పట్ల శ్రద్ధ కనిపిస్తే రాబోవు రోజులలోసులభంగా ఉన్నత చదువులలో రాణిస్తారని ఆయన అన్నారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు ప్రహరీ గోడ లేనందున విద్యార్థులకు ఇబ్బందులు కలుగుచున్నాయని, ఈ విషయాన్ని విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకు వచ్చి ప్రహరీ గోడ నిర్మాణానికి చొరవ చూపుతానన్నారు. ఈ కార్యక్రమంలో యూపీఎస్ ప్రధానోపాధ్యాయుడు బండారి భాస్కర్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ వెన్నం రేవతి, ఉపాధ్యాయురాలు బూర రాణి, పేరాల లక్ష్మి, విద్యార్థులు, తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

## హనుమాన్ నగర్ పరపతి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక





**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హనుమాన్ నగర్ పరపతి సంఘం ఆధ్వర్యంలో చిలుకూరి బాలాజీ, ముచింతల్, స్వర్ణగిరి దేవాలయాలకు విహారయాత్ర వెళ్లారు. అక్కడే 9వ వార్షిక మహోత్సవ సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోగా, అధ్యక్షుడిగా కందికొండ సదానందం, ప్రధాన కార్యదర్శిగా ఆత్మకూరు దేవేంద్ర చారి, కోశాధికారిగా ఓదెల సూర్యనారాయణ, గౌరవాధ్యక్షుడిగా చెకోజి రాజేందర్, గౌరవ సలహాదారుడిగా ఆచార్య రాజేశ్వరరావు, ప్రచార కార్యదర్శిగా ఉప్పుల రాజు, సముద్రాల రాజేష్, ఆడిటర్ మెండు శ్రీనివాస్, మాచవరం మనోజ్, కార్యవర్గ సభ్యులుగా గుంటి మురళి, బొద్దుల వరప్రసాద్, ధోనికల సుమన్, వేముల నరేష్, ఎద్దులాపురం శ్రీనివాస్, పసునూటి మురళి, చిదిరాల మల్లారెడ్డి, మాటూరు ప్రసాద్, తదితరులను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్నాల శ్రీనివాస్, దుంపాల కృష్ణ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ విహార యాత్రలో కాలనీ మొత్తంలో 42 కుటుంబాలు 100 మందికి పైగా కాలనీ వాసులు అందరు కలిసి ఆనందోత్సవాలతో గడిపారు.

## యూనిఫాం, పుస్తకాలు పంపిణీ



**వరంగల్ వాయిస్, నడికూడ :** మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు హనుమంతరావు, కృప ఆధ్వర్యంలో పాఠశాల పున ప్రారంభంలో భాగంగా నడికూడ తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీఓ శ్రీనివాస్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పూలతో విద్యార్థులకు స్వాగతం పలికారు. అలాగే, విద్యార్థులకు యూనిఫాం, పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం నడికూడ తహసీల్దార్ నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. నడికూడ ఎంపీడీఓ శ్రీనివాస్ మాట్లాడుతూ మనకి ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం కూడా మన పాఠశాలలో అందించడం జరుగుతుంది. కాబట్టి, విద్యను బోధించే ఉపాధ్యాయిని ఉపాద్యాయులు అందుబాటులో ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ రక్షణకు బట్ట సంచులే శ్రేయస్కరం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ కు బదులుగా బట్ట సంచులను ఉపయోగించాలని కోరుతూ తెలంగాణ పర్యావరణ ఎన్జీఓస్ నెట్ వర్క్ ఆధ్వర్యంలో 27వ డివిజన్ పరిధిలోని వరంగల్ కూరగాయల మార్కెట్ లో బుధవారం ఉదయం ఉచిత బట్ట సంచుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు పాల్గొని మాట్లాడుతూ పట్టణంలో స్వచ్ఛతను కాపాడుతూ పర్యావరణ రక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని మార్కెట్ కమిటికి, వ్యాపారదారులకు, వినియోగదారులకు విజ్ఞప్తి చేశారు. ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ డైరెక్టర్ ప్రసాద్ రావు, సెక్షన్ ఆఫీసర్ రెడ్డి, మార్కెట్ కార్యదర్శి రాము, ఛాంబర్ ఆఫ్ కామర్స్ వరంగల్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్ రెడ్డి, జేజేబీ సభ్యులు మేరుగు సుభాష్, మండల పరశరాములు, డా. బి.కుమారస్వామి, సిరి స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ డా.పరికి సుధాకర్, ప్రో. రతన్ సింగ్ ఠాగూర్, సుదర్శన్ గౌడ్, శ్రీనివాస్, ప్రభాకర్, మార్కెట్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సర్కారు బడిలో నాణ్యమైన విద్య



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నూతన విద్యా సంవత్సరం ప్రారంభోత్సవం సందర్భంగా ఆరేపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు స్థానిక మూడవ డివిజన్ కార్పొరేటర్ అనిల్ శిభా రాణి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చలమల్ల నాగేశ్వరరావు ఏర్పాటుచేసిన సమావేశంలో ముందుగా సరస్వతీ మాత చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు ప్రతిభకు నిలయాలని, గ్రామంలో ఉన్న బడి ఈడు పిల్లలు అందరూ బడిలో చేరాలని అన్నారు. సర్కారు బడిలో నాణ్యమైన విద్య అందుతుందని, గతంలో ఎన్నడూ లేని విధంగా పాఠశాల ప్రారంభం రోజే విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు అందాయన్నారు. ప్రధానోపాధ్యాయులు చలమల్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కావలసిన మౌలిక వసతులతో పాటు నాణ్యమైన విద్య అందుతుందని, ఉన్నత ప్రమాణాలు కలిగిన ఉపాధ్యాయుల ద్వారా బోధన జరుగుతుందని, తద్వారా విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్లు బుర్రి స్వరూప, సరోజన, వరంగల్ మండల మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అంజాద్, కోఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ అల్లంశెట్టి వంశీ, గ్రామ పార్టీ అధ్యక్షుడు వివేకానంద, గ్రామస్తులు దయాకర్, ఉపాధ్యాయులు వెంకన్న, వసంత, సీఆర్పీలు, మంజుల, సువర్చల పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టాలి

### ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత లేకుండా పూర్తి స్థాయిలో నియామకాలు చేపట్టి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు కోరారు. జిల్లా కేంద్రంలోని శనిగపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి, విద్యార్థులకు ఏకరూప దుస్తులు , పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభం రోజునే విద్యార్థులకు ఏకరూప దుస్తులు పాఠ్యపుస్తకాలు అందించడం అభినందనీయమన్నారు. గత ప్రభుత్వ హయాంలో విద్యార్థులకు అందించిన అల్పాహార పథకాన్ని కొనసాగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పాఠశాల వాతావరణం విద్యార్థులను, గ్రామస్తులను ఆకర్షించేలా ఉండాలన్నారు. పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి ఎమ్మెల్సీ నిధుల నుంచి పది లక్షల రూపాయలను మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వర్కింగ్ జర్నలిస్ట్ పిల్లలకు ఉచిత విద్య కల్పించాలి

### కలెక్టర్‌కు టీఎంజేయూ వినతి



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** జిల్లా పత్రికల్లో, మీడియాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత విద్యను అందించాలని కోరుతూ బుధవారం తెలంగాణ మాల జర్నలిస్టు యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. స్పందించిన జిల్లా కలెక్టర్ జర్నలిస్టులకు న్యాయం చేస్తానని హామీ ఇస్తూ జిల్లా విద్యాధికారికి ఆదేశాలు జారీ చేశారు. అనంతరం డీఈఓ కూడా వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ మాల జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షుడు చంద శ్రీనివాస్ మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత విద్యను అందించాలని డిమాండ్ చేశారు. ఇందుకు ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం కూడా సహకరించాలని కోరారు. చాలా జిల్లాలలో జర్నలిస్టులకు ప్రైవేటు పాఠశాలలలో ఉచిత విద్య అవకాశం కల్పిస్తున్నప్పటికీ మహబూబాబాద్ జిల్లాలో మాత్రం అందుకు భిన్నంగా కొనసాగుతుందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, జిల్లాలో ఉన్న ఎంపీ, ఎమ్మెల్యేలు కూడా జర్నలిస్టుల పక్షాన స్పందించి ప్రైవైట్ పాఠశాలలో ఫీజు రాయితీ కల్పించే విధంగా విద్యాశాఖపై ఒత్తిడి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి సంవత్సరం జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాటలలో కార్పొరేట్ స్థాయిలో ఉచిత విద్య అందేలా రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల పక్షాన ప్రత్యేకమైన జీఓ తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాల జర్నలిస్ట్ సంఘం యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బేతమల్ల సహదేవ్, జిల్లా గౌరవ అధ్యక్షుడు బొడ్డు అశోక్, సంఘం నాయకులు కొప్పుల శ్రీనివాస్, గండమల్ల రోశయ్య, కమటం నాగేశ్వరరావు, కార్తీక్ పాల్గొన్నారు.

# ముంపు ప్రాంతాల పనులు త్వరగా పూర్తి చేయాలి

### ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



**వరంగల్ వాయిస్, పరకాల :** పట్టణంలో వచ్చే వర్షాకాలంలో ముంపు ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడకుండా త్వరితగతిన పనులు చేపట్టి పూర్తి చేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మున్సిపాలిటీ పరిధిలోని వరద ముంపు ప్రాంతాలైన దామెర చెరువు మత్తడి, శ్రీనివాస కాలనీ కల్వర్టు, హుజరాబాద్ రోడ్డు, మాదారం కాలనీ, బంధం రోడ్ ప్రాంతాలను అడిషనల్ కలెక్టర్ రాధికా గుప్తాతో పాటు అధికారులు, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి బుధవారం పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి సందర్శించారు. ముంపు ప్రాంత ప్రజల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలకుల వైఖరి వల్లే పరకాల పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ముందుచూపు లేకుండా సంపాదనే ధ్యేయంగా పనులు చేపట్టడం వల్ల చినుకు పడితే చాలు కాలనీలు నీట మునిగిపోతున్నాయని అన్నారు. వచ్చే వర్షాకాలం దృష్ట్యా ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా అధికారులను అప్రమత్తం చేసేందుకే తాను ముంపు ప్రాంతాలను సందర్శించడం జరుగుతుందని తెలిపారు. రానున్న వర్షాకాలం నేపథ్యంలో వరద ముంపు ప్రాంతాలలో ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా తగు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. దామెర చెరువు మత్తడి, శ్రీనివాస కాలనీ కల్వర్ట్ తదితర ప్రాంతాల్లో ఆక్రమణకు గురైన భూముల వివరాలు తెలపాలని అన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**వరంగల్ వాయిస్, శాయంపేట :** ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం నుంచి తెలంగాణలో ప్రభుత్వ పాఠశాలలు పున: ప్రారంభం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నేటి నుంచి ఈనెల 19 వరకు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన బడిబాట కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే జీఎస్సార్ సరస్వతీ దేవి చిత్ర పటానికి పూల మాలవేసి, జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని, అక్కడే నాణ్యమైన విద్య లభిస్తుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రావీణ్యత గల ఉపాధ్యాయులు, సిబ్బంది, కావాల్సిన వసతులు, వనరులు అన్నీ ఉన్నాయన్నారు. రాష్ట్రంలో పాఠశాలల పున: ప్రారంభం రోజే విద్యార్థులకు దుస్తులు, పుస్తకాలు అందించిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానిదని అన్నారు. అంతకుముందు పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ స్కూల్ పరిసరాల్లో కోతుల బెడద ఎక్కువగా ఉందని, వాటి నివారణకు అవసరమైన చోట ఇనుప జాలీలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే జీఎస్సార్ ను కోరారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే రేపటి నుంచే పనులను ప్రారంభించాలని అక్కడున్న కాంగ్రెస్ నేతలను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సుభాషిణి, ఎంపీడీవో ఫణి చంద్ర, మండల అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## రైతులకు రుణమాఫీ చేయాల్సిందే

### తాటిపాముల వెంకట్రాములు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ముఖ్యమంత్రి పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా చేసిన వాగ్దానం మేరకు ఆగస్టు 15లోగా రైతు రుణమాఫీ చేసేందుకు అధికారులను విధి విధానాలను రూపొందించి ప్రణాళికను సిద్ధం చేయాలని ఆదేశించడం పట్ల బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు హర్షం ప్రకటించారు. గత ప్రభుత్వం లక్ష రూపాయల రుణమాఫీ చేస్తానని లక్షకు పైగా రుణాలు తీసుకున్న వారిని వదిలేసి కేవలం 99 వేల వరకు అప్పు తీసుకున్న రైతుల మాత్రమే పరిగణనలోకి తీసుకుని విడతల వారీగా మాఫీ చేసే క్రమంలో కొందరికి మాఫీ చేయకుండానే వదిలేశారని, దానివల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. రైతులు ఎంత తీసుకున్న అందులో రెండు లక్షల రూపాయలు మాఫీ చేయాలని, మిగతా అప్పు రైతులే కట్టుకుంటారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కేవలం ముగింపు తేదీ మాత్రమే ప్రకటించి అంతకుముందు, ఉన్న రైతుల పాత బకాయిలు మొత్తం రుణమాఫీ చేశారని, అలాగే అప్పులు చెల్లించిన రైతులకు ఒక్కొక్కరికి ఐదు వేల రూపాయలు బోనస్ ఇచ్చారన్నారు. గత పదేళ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులను ఆదుకోవడంలో పూర్తిగా వైఫల్యం చెందినందున రైతులు ఆప్రభుత్వాన్ని తిరస్కరించి కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకు రావడంలో ముందున్నారన్నారు. సన్న, చిన్న కారు రైతుల ప్రయోజనాల దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి రెండు లక్షల రుణమాఫీ ఎలాంటి షరతులు లేకుండా పూర్తి స్థాయిలో చేయాలని వెంకట్రాములు విజ్ఞప్తి చేశారు.

# విద్యారంగానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

## ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల పున ప్రారంభోత్సవ ముఖ్యఅతిథిగా వర్ధన్నపేట శాసనసభ్యుడు, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొని విద్యార్థులకు దుస్తులు, పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర చరిత్రలో మొట్టమొదటి సారిగా ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభమైన మొదటి రోజే పిల్లలకు దుస్తులు, పుస్తకాలు పంపిణీ చేసే చరిత్ర ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యను అందిస్తున్న మొట్టమొదటి ప్రభుత్వం మా కాంగ్రెస్ ప్రభుత్వమని తెలిపారు. అలాగే, విద్యారంగానికి పెద్దపీట వేస్తూ పాఠశాలలో మెరుగైన సౌకర్యాల కల్పనకు అమ్మ ఆదర్శ కమిటీలు ఏర్పాటు చేశామని అలాగే త్వరలోనే విద్యా కమిషన్ ఏర్పాటు చేయబోతున్న రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్క ఉపాధ్యాయులు విద్యార్థులను బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో చేరే విధంగా విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాల మీద భరోసా కల్పించి, ప్రభుత్వ పాఠశాలలో చేరే విధంగా చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేష్ బాబు, జడ్పీటీసీ బానోతు సింగిల్ నాయక్, ఎంపీటీసీలు రాజు, బొట్ల మహేంద్ర, టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మని శేఖర్ రావు, వరంగల్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్ రావు, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, జడ్పీ కో ఆప్షన్ ఎండీ సర్వర్, ఎస్ఎంసీ చైర్మన్ గీత, ఎంఎన్ఓ లింగారెడ్డి, ఉపాధ్యాయులు, పిల్లలు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## దుస్తుల పంపిణీ ఏర్పాట్లు పరిశీలన



**వరంగల్ వాయిస్, ములుగు :** పాఠశాలల విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమం ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పరిశీలించారు. బుధవారం జిల్లా కలెక్టర్ బండారుపల్లి మోడల్ పాఠశాలలో నూతన 2024-2025 విద్యా సంవత్సరం ప్రారంభంలో భాగంగా విద్యార్డులకు ఏక రూప దుస్తుల పంపిణీ కార్యక్రమం ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బండారుపల్లి మోడల్ పాఠశాలలో 2024-25 నూతన విద్యా సంవత్సరానికి సంబంధించి గురువారం విద్యార్దులకు ఏక రూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు పంపిణీ చేయడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీరాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క హాజరై పాఠశాల విద్యార్దులకు ఏక రూప దుస్తులను, పాఠ్య పుస్తకాలను, పంపిణీ చేయనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారిపాణిని, జిల్లా సైన్స్ అధికారి జయదేవ్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శోభారాణి, ఉపాధ్యాయలు పాల్గొన్నారు.

# జోరుగా మొరం దందా

### వందల ట్రాక్టర్లు, టిప్పర్లతో తరలింపు

### దీని వెనుక ఓ కాంట్రాక్టర్ హస్తం



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** మండలంలోని ఏనుగల్లులో అక్రమ మొరం దందా గత 15 రోజులుగా జోరుగా సాగుతోంది. ఏనుగళ్ల పెద్ద చెరువు, సాకరి బోర్డు (గుట్ట) నుంచి అక్రమార్కులు వందల కొద్ది ట్రాక్టర్లు, టిప్పర్లలో మొరాన్ని తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా, రాత్రి పగలు తేడా లేకుండా పెద్దపెద్ద హిటాచి మిషిన్లు ఏర్పాటు చేసుకొని మట్టి అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. ఇంత జరుగుతున్న ఇరిగేషన్ ఆఫీసర్లు, రెవెన్యూ ఆఫీసర్లు పట్టించుకోకపోవడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఓ కాంట్రాక్టర్ ఇటు ఇరిగేషన్, అటు రెవెన్యూ, పీఆర్ అనుమతులు లేకుండానే తన కాంట్రాక్టు వర్క్ కు సంబంధించి మొరాన్ని అక్రమంగా తరలించుకుంటున్నాడని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాంట్రాక్టర్ డబ్బులు పెట్టి మొరాన్ని కొనాల్సి ఉండగా చెరువులో నుంచి మొరాన్ని తీసి కట్టకు పోయడమేంటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇదే అదునుగా భావించి మట్టి వ్యాపారులు రాత్రి వేళల్లో ఇష్టానుసారంగా మట్టిని తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అక్రమంగా మట్టి తరలిస్తున్న వాహనాలను సీజ్ చేసి, అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి



**వరంగల్ వాయిస్ మరిపెడ :** విద్యుత్ ఘాతంతో దుక్కిటెద్దు మృతి చెందిన సంఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం అబ్బాయి పాలెం గ్రామ రెవిన్యూ పరిధిలోని అగస్తేశ్వర గుట్ట సమీపంలో చోటు చేసుకున్న సంఘటన బుధవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధిత రైతు వెంకన్న కథనం ప్రకారం మండలంలోని గాలివారి గూడెం గ్రామానికి చెందిన నాగిని బోయిన వెంకన్నకు చెందిన దుక్కుటేద్దులను ఈనెల 10 సోమవారం మేత కోసం విడిచి పెట్టాడు. ఆ రోజు సాయంత్రానికి ఒక ఎద్దు మాత్రమే ఇంటికి రావడంతో అనుమానం వచ్చి మరో ఎద్దు కోసం వెతికాడు. అయినప్పటికీ దుక్కిటెద్దు జాడ దొరకలేదు. రెండు రోజుల తర్వాత పక్క గ్రామమైన అబ్బాయి పాలెం గ్రామ శివారు అగస్తీశ్వర గుట్ట సమీపంలోని రావుల వెంకటరెడ్డి పొలం వద్ద తక్కువ ఎత్తులో వేలాడుతున్న విద్యుత్ తీగలు తగలడంతో ఎద్దు మృతి చెందింది. స్థానిక రైతులు గుర్తించి సమాచారం ఇవ్వడంతో బాధిత రైతు వెంకన్న కన్నీటి పర్వంతమయ్యాడు. మృతి చెందిన ఎద్దు విలువ సుమారు రూ. 80 వేలు ఉంటుందని, తీరా వ్యవసాయ అదును సమయంలో ఎద్దు మృతి చెందడంపై కుడి చేయి విరిగినట్లు అయిందని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. తనను ఆదుకోవాలని బాధిత రైతు వెంకన్న ప్రభుత్వాన్ని వేడుకున్నాడు.

## పెన్షనర్లకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి

### ఆల్ పెన్షనర్లు, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం డిమాండ్



**వరంగల్ వాయిస్, మరిపెడ:** తెలంగాణ రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రిటైర్డ్ ఉద్యోగులు ఆల్ పెన్షనర్ల సమస్యలు పెండింగ్ ఉన్నాయని, వారికి ప్రత్యేకమైన బడ్జెట్ కేటాయించాలని ఆల్ పెన్షనర్స్ హ్యాండ్ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సీతారాం ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం మరిపెడ పట్టణ కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గాదే అశోక రెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సీతారాం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో, రాష్ట్రంలో రెండు కొత్త ప్రభుత్వాలు కొలువు తీరాయని, కానీ ఈ ప్రభుత్వాలు పెన్షనర్ల సకాలంలో బిల్లులు చెల్లించకుండా, ఉన్నబడ్జెట్ ను ఎన్నికల ఖర్చు పెట్టినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ ఖజానాలో నిధులు లేవని మంత్రివర్గ సహచరులు పదేపదే చెబుతున్నారని అన్నారు. ఆల్ పెన్షనర్ల రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించవలసిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని, త్వరలో మా సంఘం ఆధ్వర్యంలో పీఆర్సీ తదితర సమస్యలు సాధన కోసం పోరాడుతామని ఆయన తెలిపారు. అట్లాగే మండల కేంద్రంలో రిటైర్డ్ ఉద్యోగులకు ప్రభుత్వ స్థలం కేటాయించి ఒక భవన నిర్మించుకోవడానికి అవకాశం కల్పించాలని స్థానిక ఎమ్మెల్యేను ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె వీరయ్య, మండల కార్యదర్శి జి.వీరయ్య, తొర్రూరు కార్యదర్శి కే.వెంకటాచారి, నాగేశ్వరరావు, ప్రేమలత, ఎస్ వీరస్వామి, ఇద్దయ్య, వాల్యా, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు



**వరంగల్ వాయిస్, వర్ధన్నపేట :** మండలంలోని నల్లబెల్లి గ్రామంలో బుధవారం వర్ధన్నపేట జడ్పీటీసీ మార్గం భిక్షపతి, ఎంపీటీసీ దుగ్యాల జ్యోతి మాధవరావు, ఉపాధ్యాయులు, అభివృద్ధి కమిటీతో ప్రభుత్వ పాఠశాలలో స్కూల్ డ్రెస్సులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బుధవారం స్కూల్ ఓపెనింగ్ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ డ్రెస్ లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రైవేటు పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో అనుభవం కలిగిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులతో విద్యాబోధ అందించడం జరుగుతుందని, అందుకు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలకే పంపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలోపాఠశాల అభివృద్ధి కమిటీ, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అఖిల భారత పద్మశాలి సంఘం 26వ డివిజన్ కమిటీ ఎన్నిక



**వరంగల్ వాయిస్, వరంగల్ :** జిల్లా కోఆర్డినేటర్ శ్రీ వడ్నాల నరేందర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర విద్యా విభాగం గౌరవ అధ్యక్షుడు ప్రొఫెసర్ డా.వంగరి సూర్యనారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి గోరంటల రాజు, ఉపాధ్యక్షుడు బాసాని శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర విద్యా విభాగం అధ్యక్షుడు నందాల చందర్ బాబు, పద్మశాలి సేవా సంఘం ట్రస్ట్ బోర్డు అధ్యక్షుడు పినుమల్ల అమర్నాథ్, డివిజన్ ఎలక్షన్ కమిటీ సహాయ అధికారి కూచన క్రాంతి సమక్షంలో వరంగల్ తూర్పు నియోజకవర్గం 26వ డివిజన్ అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా కూచన రమేష్, ప్రధాన కార్యదర్శిగా వంగర కేశవ్, మిగతా పూర్తి కమిటీని నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం నూతన కమిటి సభ్యులు అతిథులను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వడ్నాల నరేందర్ మాట్లాడుతూ మీకు అప్పగించిన బాధ్యతను వరంగల్ ప్రాంత పద్మశాలి సంఘం నియామవాళికి లోబడి పద్మశాలి సమాజ ఐక్యత, సంక్షేమం, అభివృద్ధి కోసం సంఘం చేపట్టే ప్రతి కార్యక్రమంలో నిబద్ధతతో పాల్గొని సంఘం పటిష్టతకు కృషి చేయాలని కోరారు. అనంతరం నూతన కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. 26వ డివిజన్ పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడిగా గుడిమల్ల ప్రతాప్, ప్రధాన కార్యదర్శిగా వంగరి కేశవ్, సహాయ కార్యదర్శులుగా శ్రీ పోతన సదానందం, సామల శ్రీనివాస్, కోశాధికారిగా చిందం ప్రకాష్, కార్యవర్గ సభ్యులుగా అడ్డగట్ల వెంకటేశ్వర్లు, రామా నాగర్జున, బొడ్డు హరిశంకర్, దేవులపల్లి రాజేంద్రప్రసాద్, గొట్టిముక్కుల సతీష్, భోగ నాగరాజు, దాసరి సునీల్, కూచన శ్రీకాంత్, కూచన రామేశ్వర్, చిలుపురి రమేష్, కూచన శివకృష్ణ, కడారి మురళి, పద్మశాలి కులస్తులు పాల్గొన్నారు.

## 16న రిపబ్లికన్ పార్టీ ఆఫ్ తెలంగాణ సదస్సు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఈనెల 16న హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం సోయాబ్ హాల్ లో రిపబ్లికన్ పార్టీ ఆఫ్ తెలంగాణ సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. రిపబ్లికన్ పార్టీ ఆఫ్ తెలంగాణ బొజ్జతారకం, సామాజిక పరివర్తన, ఆర్థిక, రాజకీయ విముక్తి కోసం జరిగే రాష్ట్రస్థాయి సదస్సును జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా జన్ను సాంబయ్య, డాక్టర్ జిలకర శ్రీనివాస్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కాంటెస్టెంట్ తాడిశెట్టి క్రాంతి కుమార్ ని ఆహ్వానించారు. సభను విజయవంతం చేయడానికి ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు.

## రావుగోపాలరావును కాదని
# కోటకు ఛాన్స్



పాత్ర ఏదైనా అందులో ఇమిడిపోగల అతికొద్ది మంది నటుల్లో కోట శ్రీనివాసరావు ఒకరు. అలాంటి వాటిల్లో 'అహ నా పెళ్ళంట'లోని పిసినారి లక్ష్మీపతి పాత్ర ఒకటి. జంధ్యాల దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో పిసినారి పాత్రలో కోట శ్రీనివాసరావు అద్భుతంగా నటించారు. ఇక అరగుండు పాత్ర బ్రహ్మానందంతో కలిసి కోట పండించిన కామెడీ కడుపుబ్బా నవ్విస్తుంది. తొలుత లక్ష్మీపతి పాత్ర కోసం రావుగోపాలరావును అనుకున్నారట. జంధ్యాల.. కోట శ్రీనివాసరావుతో ఆ పాత్రను చేయించాలని అనుకున్నారు. నిర్మాత డి.రామానాయుడు తొలుత అందుకు ఒప్పుకోలేదు. కానీ, పట్టుబట్టి ఒప్పించారు. 'ఒకరోజు నేను చెన్నై వెళ్లడానికి ఎయిర్‌పోర్ట్‌కు వచ్చా. అయితే అంతకుముందే రామానాయుడుగారు అక్కడి వచ్చి కూర్చున్నారు. అప్పట్లో నాలాంటి నటుడు ఆయనకు ఎదురుగా కూర్చొని మాట్లాడటం చాలా గొప్ప విషయం. నేను వెళితే.. 'ఇక్కడకు రావయ్యా! నీతో ఒక విషయం చెప్పాలి' అన్నారు. ఏంటి సర్? అని అడిగా, 'జంధ్యాలతో ఒక సినిమా ప్లాన్ చేశాను. ఇవాళే ఫైనలైజ్ అయింది. ఈ సినిమాలో ఒక క్యారెక్టర్ ఉంది. అది పండితే సినిమా చాలా బాగా ఆడుతుంది. లేకపోతే యావరేజ్‌గా ఆడుతుంది. ఆ పాత్ర గురించి నాకూ జంధ్యాలకు 20రోజులుగా చర్చ జరుగుతోంది. నేను రావుగోపాలరావుతో వేయిద్దా మనుకున్నా. కానీ, కోట శ్రీనివాసరావుతోనే ఆ పాత్ర వేయిస్తానని జంధ్యాల పట్టుబట్టారు. నేను సరే అన్నా. 20రోజుల పాటు నీ డేట్స్ కావాలి' అని అడిగారు. తప్పకుండా సర్ అన్నా. ఆ తర్వాత ఈ సినిమా విడుదలై ఘన విజయం సాధించింది. నా పాత్రకు మంచి పేరు వచ్చిందని ఆనాటి విశేషాలను కోట శ్రీనివాసరావు పంచుకున్నారు.

# చాలా సమయమే పట్టింది

## ట్రైలర్‌కు ఆదరణతో డైరెక్టర్ ఆశ్విన్ ఆనందం

కల నెరవేరడానికి చాలా సమయం పట్టిందన్నారు దర్శకుడు నాగ్ అశ్విన్.ఆయన దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా తెరకెక్కిన సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్ 'కల్కి 2898 ఏడీ'. జూన్ 27న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా విడుదలైన ఈ సినిమా ట్రైలర్ విశేషమైన ప్రేక్షకాదరణ దక్కించుకొని లక్షల వ్యూస్‌తో ట్రెండింగ్‌లో ఉంది. దీనిపై దర్శకుడు మాట్లాడుతూ.. ఎమోషనల్‌గా ఉందన్నారు. 'ఈ ట్రైలర్ రిలీజ్ అయిన సందర్భంగా నా మనసు భావోద్వేగానికి గురవుతుంది. పురాణాలు, సైన్స్ రెండింటిపై నాకు ఆసక్తి ఎక్కువ. ఈ రెండింటిని కలిపి సినిమా తీయాలని ఎన్నో ఏళ్ల క్రితం అనుకున్నాను. మా ఆర్టిస్టులందరి సాయంతో మైథాలజీకి సైన్స్‌ను జోడించి 'కల్కి 2898 ఏడీ' తెరకెక్కించాను. టీమ్ అద్భుతమైన ప్రతిభ, అంకిత భావం వల్లే ఇది సాధ్యమైంది. నా కలని సాకారం చేసుకోవడానికి చాలా సమయం పట్టింది. చిత్రబృందమంతా ఎంతో కష్టపడి పని చేసింది. తెలుగు ప్రేక్షకులతో పాటు. దేశంలోని వారంతా దీన్ని చూసి గర్వపడతారు' అని నాగ్ అశ్విన్ తెలిపారు. తాజాగా విడుదలైన



'కల్కి' ట్రైలర్ రికార్డు స్థాయిలో వ్యూస్‌ను సొంతం చేసుకుంది. హిందీ భాషలో 24 గంటల్లోనే 14 మిలియన్ల వ్యూస్‌ను సాధించింది. ఈ నేపథ్యంలో సోషల్ మీడియాలో ఓ వార్త వైరల్‌గా మారింది. త్వరలోనే ట్రైలర్2ను విడుదల చేయనున్నారని జోరుగా ప్రచారమవుతోంది. సినిమాలోని కీలక సన్నివేశాలతో రెండు ట్రైలర్లు కట్ చేశారని.. త్వరలోనే రెండో దాన్ని రిలీజ్ చేయనున్నారని వార్తలు వస్తున్నాయి. అలాగే మరో వారంలో ఫస్ట్ సింగిల్ కూడా రానున్నట్లు టాక్ వినిపిస్తుంది. ఇందులో పలు భాషలకు చెందిన అగ్ర నటీనటులు భాగం కావడంతో భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రభాస్‌కు జోడిగా దీపికా పదుకొణె నటిస్తుండగా.. దిశా పటానీ, అమితాబ్ బచ్చన్ , కమల్ హాసన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.


# మళయాలంలోనూ అడుగు..

సమంత క్రేజ్ గురించి ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఎలాంటి బ్యాక్‌గ్రౌండ్ లేకుండా ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చి తెలుగు, తమిళం, హిందీ భాషల్లో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ కోట్లాదిమంది ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది. గ్లామరస్ పాత్రలతోపాటు పర్‌ఫార్మెన్స్ ఓరియెంటెడ్ రోల్స్‌తో ఇంప్రెస్ చేసే సమంత ఇప్పటివరకు మాలీవుడ్‌లో ఒక్క సినిమా కూడా చేయలేదు. ఇప్పుడిక మలయాళ చిత్రపరిశ్రమలో కూడా తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు రెడీ అయిందన్న వార్త ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. ఈ భామ మలయాళ స్టార్ హీరో మమ్ముట్టి సినిమాతో ఫీ మేల్ లీడ్ రోల్‌లో కనిపించబోతుందని ఓ అప్‌డేట్ ఫిలింనగర్ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. పోలీస్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ చిత్రం హోం బ్యానర్ మమ్ముట్టి కంపెనీ తెరకెక్కించనుంది. గౌతమ్ మీనన్ దర్శకత్వంలో మమ్ముట్టి హీరోగా నటించనున్న చిత్రంతో సామ్ మాలీవుడ్ డెబ్యూ ఫైనల్ అయినట్టు వార్తలు వస్తుండగా.. దీనిపై ఏదైనా అధికారిక ప్రకటన వస్తుందేమో చూడాలంటున్నారు సినీ జనాలు. సామ్, మమ్ముట్టి ఇప్పటికే ఎఅఒ ఈతినిఇనీసూ యాడ్‌లో కనిపించారని తెలిసిందే. గతేడాది గుణశేఖర్ దర్శకత్వంలో నటించిన ఫీ మేల్ ఓరియెంటెడ్ మూవీ శాకుంతలం బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో టాక్ తెచ్చుకోలేకపోయింది. ఇక శివనిర్వాణ దర్శకత్వంలో విజయ్ దేవరకొండతో కలిసి నటించిన ఖుషి మ్యూజికల్ హిట్‌గా నిలిచింది. ప్రస్తుతం బాలీవుడ్ యాక్టర్ వరుణ్ ధవన్‌తో కలిసి సిటడెల్ వెబ్‌సిరీస్‌లో నటిస్తోంది సమంత.



# వందసార్లు చూశా

## నటుడు మహేశ్ బాబు సరదా సంభాషణ



తేజ దర్శకత్వంలో నేను నటించిన 'నిజం' నాకెంతో నచ్చిన సినిమా. అలాంటి గొప్ప చిత్రాన్ని నాకు అందించినందుకు దర్శకుడు తేజకు థ్యాంక్స్ చెప్పాలి. 'నిజం' చేసినందుకు ఇప్పటికీ గర్వపడుతుంటాను' అని మహేష్ బాబు అన్నారు. సుధీర్‌బాబు హీరోగా జ్ఞానసాగర్ ద్వారక తెరకెక్కించిన చిత్రం 'హరోం హర' జూన్ 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. అడివి శేష్, విశ్వక్‌సేన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ వేడుకలో మహేశ్ బాబుతో మాట్లాడిన ఫోన్ రికార్డును సుధీర్‌బాబు ప్లే చేశారు. అందులో సుధీర్ అడిగిన పలు ప్రశ్నలకు మహేశ్ సమాధానమిచ్చారు. నాన్న నటించిన 'మోసగాళ్లకు మోసగాడు'. ఆ సినిమాను వందసార్లు చూసుంటాను. నాకు చాలా ఇష్టమైన చిత్రం అది అని మహేశ్ బాబు




అన్నారు. 'హరోంహర' ట్రైలర్‌లో నువ్వు చాలా కొత్తగా ఉన్నావ్. ఇలాంటి కథ ఇప్పటివరకు రాలేదనిపించింది అని మహేశ్ సరదాగా చెప్పుకొచ్చారు. ఈ రోజుల్లో ఒక హీరోకు మరో హీరో సపోర్ట్ చేసుకోవాలి. ఏ సినిమా ప్రీరిలీజ్ అయినా విశ్వక్‌సేన్ హాజరవుతారు. అది తనలో ఉన్న గొప్ప లక్షణం. 'హరోంహర'లో నేను సుబ్రహ్మణ్యం పాత్రలో కనిపిస్తాను. ఇది మంచి విజయం సాధిస్తుంది. దీని కోసం చాలా మంది కష్టపడ్డారు. ఇప్పటి వరకు తెలుగు ఇండస్ట్రీలో ఇలాంటి కథతో ఏ సినిమా రాలేదు. నన్ను ఇలాంటి పాత్రలో చూడాలని మా మావయ్య కృష్ణ గారు కోరుకున్నారు. ఆయన ఉంటే ఆనందించేవారు.

# గన్నారంలో.. అక్రమ మైనింగ్

**లారీలతో మట్టి తరలింపు**

**నిద్రావస్థలో సంబంధిత అధికారులు**

**భారీ వాహనాలతో ఇబ్బందులు పడుతున్న స్థానికులు**



**వరంగల్ వాయిస్, వర్ధన్నపేట :** రాయపర్తి మండల పరిధిలోని అసైన్డ్ భూములు రోజురోజుకూ అక్రమార్కుల చేతిలో తరిగిపోతున్నాయి. ప్రకృతి సంపదను కాపాడాల్సిన అధికార యంత్రాంగం అటువైపు కన్నెత్తి చూడకపోవడం మట్టి వ్యాపారులకు వరంగా మారింది. వివరాల్లోకి వెళితే మండలంలోని తిర్మలాయపల్లి గన్నారం గ్రామాల పరిధిలోని సర్వే నెంబర్ 369, 370, 371, 373లో 43 ఎకరాల ప్రభుత్వ స్థలం ఉంది. అందులో రోజూ రాత్రనక, పగలనక మట్టిని తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. పెద్ద ఎత్తున దందా కొనసాగుతున్నా అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లుగా వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తోంది. కానీ మట్టి వ్యాపారులు నిబంధనలను గాలికి వదిలేసి ఇష్టానుసారంగా తవ్వకాలు చేపడుతూ రూ.లక్షలు సొమ్ము చేసుకుంటున్నారు. ఆయా శాఖలకు రావాల్సిన ఆదాయానికి గండి కొడుతున్నారు. అక్రమార్కులకు కొందరు ప్రజాప్రతినిధుల అండదండలు ఉండటంతో మట్టిని దర్జాగా తరలిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అక్రమంగా మట్టి తవ్వకాలు కండ్లముందే జరుగుతున్నా అధికారులు కట్టడి చేయకపోవడం శోచనీయం.

## ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణ స్థలంలో మట్టి దందా..

తిరుమలాయపల్లి గన్నారం సమీపంలోని ప్రభుత్వ స్థలంలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణం కోసం గత ప్రభుత్వం సన్నాహాలు చేసింది. 4 ఫిబ్రవరి 2023 న అప్పటి వరంగల్ ఆర్డీవో మహేందర్ జీ, తహశీల్దార్ సత్యనారాయణ సదరు ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. 43 ఎకరాల ప్రభుత్వ స్థలంలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నిర్మించడంతోపాటు మిగిలిన స్థలంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కాలక్రమేన ప్రభుత్వాలు మారడంతో ఫ్యాక్టరీ నిర్మాణ విషయం కనుమరుగైంది. ఇదే అదునుగా భావించిన కొందరు ఆ భూమిలో మట్టిని అమ్ముకుంటూ పబ్బం గడుపుతున్నారు.

## రూ.6.50 లక్షలకు బేరం..

తిరుమలాయపల్లి గ్రామానికి చెందిన పలువురు ఈ భూమి తమదేనంటూ రూ.6.50 లక్షలకు బేరం కుదుర్చుకొని మట్టిని రైస్ మిల్ నిర్మాణానికి అమ్ముకుంటున్నారు. దీంతో భారీ లారీలతో రోజుల తరబడి మట్టిని తరలిస్తుండడంతో గన్నారం ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అతివేగంతో దూసుకొస్తున్న భారీ వాహనాలతో రోడ్డుపై వెళ్తున్న ట్రాక్టర్లు, ఆటోలు, ద్విచక్ర వాహన దారులు భయభ్రాంతులకు గురవుతున్నారు. గన్నారం నుంచి కొండూరు దుర్గమ్మ గుడి పక్కనున్న రోడ్డు గుండా రాయపర్తి రామచంద్రుని చెరువు వరకు డ్రైవర్లు లారీలను సినిమాల్లో చూసినట్లుగా చేజింగ్ చేస్తు తోలుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. 12 ఫీట్ల బీటీ రోడ్డుపై వేగంగా దూసుకొస్తున్న భారీ లారీలను తప్పించుకునే క్రమంలో రోడ్డు పక్కనే ఉండే ముళ్లపదల్లోకి వెళ్ళవలసి వస్తుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. లారీలు నిత్యం నడవడంతో బీటీ రోడ్డు కూడా ధ్వంసం అవుతోందని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి ప్రభుత్వ భూమిలో మట్టిని తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని, భారీ వాహనాల నుంచి తమను రక్షించాలని గన్నారం ప్రజలు కోరుతున్నారు.

# మా మధ్య విభేదాల్లేవ్..

**పరస్పర అవగాహనతోనే ముందుకు సాగుతున్నాం**

**స్పష్టం చేసిన మంత్రులు కొండా సురేఖ, సీతక్క**





**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఉమ్మడి వరంగల్ జిల్లా మంత్రులుగా తాము పరస్పర అవగాహనతో కలిసి సాగుతున్నామని మంత్రులు కొండా సురేఖ, సీతక్క స్పష్టం చేశారు. తమ మధ్య విభేదాలున్నాయంటూ వస్తున్న తప్పుడు కథనాలపై వారు స్పందించారు. అవి నిరాధారమైన ఆరోపణలంటూ కొట్టిపారేశారు. కొన్ని వ్యతిరేకశక్తులు తమపై బురదజల్లి పైశాచికానందం పొందుతున్నాయన్నారు. ఇద్దరూ మహిళలకు కాంగ్రెస్ పార్టీ మంత్రి పదవులను కట్టబెట్టి, మహిళా సాధికారతను చేతల్లో చూపుతున్న తీరును బీఆర్ఎస్ వంటి బూర్జువా పార్టీలు జీర్ణించుకోలేక తమ సొంత మీడియాలో వ్యతిరేక వార్తలను ప్రచురిస్తూ, ప్రసారం చేస్తూ ప్రజల్లోకి తప్పుడు సంకేతాలను పంపిస్తున్నాయని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో గిరిజన బిడ్డ సీతక్క, బీసీ బిడ్డ సురేఖ ఎదుగుతున్న తీరును చూసి తట్టుకోలేని ఫ్యూడలిస్టులు అవాస్తవ కథనాలతో విషం చిమ్ముతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఉమ్మడి వరంగల్ జిల్లా మంత్రులుగా జిల్లా ప్రగతికి, రాష్ట్ర పురోగతికి తమవంతు కృషి చేస్తూ కలిసి సాగుతున్న తమపై అసత్య ఆరోపణలు చేయడం మహిళాశక్తిని కించపరచడమేనన్నారు. మేడారం జాతరలో గానీ, ఉమ్మడి వరంగల్ జిల్లాలో జరిగిన సమీక్షా సమావేశాల్లో గానీ, జిల్లా అభివృద్ధి కార్యక్రమాల్లోగానీ, ఎన్నికల ప్రచార సభల్లో గానీ తాము ఇరువురం కలిసికట్టుగా సాగినతీరు ప్రజలకు తెలుసన్నారు. పార్లమెంటు ఎన్నికలు, ఎలక్షన్ కోడ్ కారణంగా తాము కలిసి అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం లభించలేదని వారు స్పష్టం చేశారు. మీడియా ముసుగులో ఏది పడితే అది రాస్తామంటే కుదరదని, ప్రజలు అన్నీ గమనిస్తూనే ఉంటారని పేర్కొన్నారు. టీఆర్పీ రేటింగ్ కోసమో, మరేతర ప్రయోజనాల కోసమే భావదారిద్ర్యంతో కూడిన ఇలాంటి అవాస్తవ వార్తా కథనాల వల్ల, వృత్తి విలువలు పాటించని కొందరు జర్నలిస్టులు, మీడియా సంస్థల వల్ల ప్రజలకు మీడియాపై చిన్నచూపు ఏర్పడే ప్రమాదమున్నదన్నారు. నిజాలను నిర్ధారణ చేసుకొని వార్తలను ప్రచురించాలని హితవు పలికారు. మీడియా సంస్థలు ప్రజోపయోగకరమైన వార్తలకు ప్రాధాన్యతనిస్తూ, ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభంగా మీడియాకున్న పేరుకు సార్థకత చేసుకునే దిశగా కృషి చేయాలని మంత్రులు కొండా సురేఖ, సీతక్క సూచించారు.



# బాల కార్మికుల నిర్మూలనకు కమిటీ

**22 మందితో టాస్క్ ఫోర్స్**

**జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు జిల్లా స్థాయిలో 22మందితో టాస్క్ ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేసినట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినం సందర్భంగా బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు తీసుకోవాల్సిన చర్యలపై డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ ఎస్.రమేష్ బాబు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. పద్నాలుగు సంవత్సరాల లోపు బాల బాలికలు పనిచేస్తున్నట్లు గుర్తిస్తే బాల కార్మిక నిర్మూలన చట్టం ప్రకారం సంబంధిత యజమానులపై చట్ట ప్రకారం కేసు నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఎన్.రవి, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ హరి ప్రసాద్, బీసీ సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జి.రామ్ రెడ్డి, ఎన్సిఎల్పి డైరెక్టర్ బుర్ర అశోక్ కుమార్, బాలల సంక్షేమ సమితి సభ్యులు కజాంపురం దామోదర్, న్యాయ మండలి సభ్యులు ఎం.సుభాష్, జిల్లా బాలల పరిరక్షణ ఇంచార్జి అధికారి ఎస్. ప్రవీణ్ కుమార్, జిల్లా ఉపాధి అధికారి ఎం.మల్లయ్య, కార్మిక సంఘం, ఆల్ శాప్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ బాధ్యులు కె.శ్యామ్ సుందర్, జి.రమేష్, చైల్డ్ హెల్ప్ లైన్ కో ఆర్డినేటర్ ఎస్.భాస్కర్, బాలల పరిరక్షణ విభాగం జి.సునీత, పి.విజయ్ కుమార్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఎర్ర శ్రీకాంత్, బి.కరుణ, డీఆర్డిఏ ఏవో కె.శ్రీనివాస రెడ్డి, జీసీడీవో ఎస్.సునీత, ఎస్ఐ ఫసియుద్దీన్, కార్మిక శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు యూనిఫాం పంపిణీ..

బుధవారం హనుమకొండలోని ప్రభుత్వ మర్కాజి ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ప్రసంగించారు. గత రెండు మూడు నెలల నుంచి పాఠశాలల్లో అత్యవసరమైన పనులు చేపట్టి పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ వేసవి కాలంలోనే విద్యార్థులకు యూనిఫామ్ కుట్టించామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ హై, డిప్యూటీ డీఈఓ రాధా, స్థానిక కార్పొరేటర్ మధు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యారంగానికి పెద్దపీట

**రాష్ట్ర పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ**



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ పురోభివృద్ధికి పెద్దపీట వేస్తోందని రాష్ట్ర పర్యావరణ, దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం ఖిలా వరంగల్ లోని ఆరెల్లి బుచ్చయ్య ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కలెక్టర్ పి.ప్రావీణ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్కులు, ఏకరూప దుస్తులు పంపిణీ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీలు అలుబెల్లి నర్సిరెడ్డిలతో కలిసి మంత్రి జ్యోతి ప్రజ్వలన చేశారు. ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూల మాలలు వేసి బడిబాట కార్యక్రమం గోడ ప్రతిని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఈఓ వాసంతి, విద్యాశాఖ అధికారులు, మెప్మా, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బ్యాటరీ కార్ ప్రారంభం...

ప్రసిద్ధ పర్యాటక కేంద్రం అయిన ఖిలా వరంగల్ లో పర్యాటకుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన బ్యాటరీ కార్ ను బుధవారం సాయంత్రం అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ప్రారంభించారు. అనంతరం కుశ్ మహల్ నుంచి కోట వరకు మంత్రి సురేఖ బ్యాటరీ కార్ ను నడిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పర్యాటకుల కోసం కాలుష్య రహిత బ్యాటరీ కార్ ను అందుబాటులోకి తీసుకోచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ గుండు సుధారాణి, యూనియన్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ పి.సత్యం, బ్యాంక్ మేనేజర్ రాజు, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com